అర్జీలను చిత్తశుద్ధితో పరిష్కరించాలి

ప్రజాశక్తి-కాకినాడ

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని జిల్లా ప్రత్యేకాధికారి జి.వీరపాండ్యన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జెసి రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మనీష్, డిఆర్ఒ జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వివి.సత్యనారాయణ, బిసి కార్పొరేషన్ ఇడి ఎ.శ్రీనివాసు, సిపిఒ పి.త్రినాథ్, ఎస్ఎస్ఎ పిఒ వేణుగోపాల రావుతో కలిసి ఆయన ప్రజల నుంచి దరఖాస్తులను, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. హాజరవలేని వారు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

సక్రమంగా అందని '108' సేవలు

- మరమ్మతులకు గురవుతున్న వ్యాన్‌లు
- ఫిట్‌నెస్ చేయించని యాజమాన్యం
- ఆందోళనలో క్షతగాత్రులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

108 అత్యవసర సేవలు సక్రమంగా అందడం లేదనే విమర్శలు క్షతగాత్రుల నుంచి వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. పాత వాహనాల స్థానంలో కొత్త వాహనాలను కొనుగోలు చేయకపోవడంతో అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీంతో అత్యవసర సేవలు అరకొరగానే అందుతున్నాయి.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 68 వాహనాలు ఉండగా 168 మంది ఇంఎటిలు, 167 మంది పైలెట్లు సేవలందిస్తున్నారు. ప్రస్తుతం అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ సంస్థ వీటి నిర్వహణ బాధ్యతలు చూస్తోంది. ప్రమాదాలు వంటి ఆపద సమయాల్లో క్షతగాత్రులను సకాలంలో ఆస్పత్రులకు తీసుకెళ్లాల్సిన పలు వాహనాలు మరమ్మతులకు గురై ముక్కుతూ మూలుగుతూ సేవలందించే పరిస్థితి ఏర్పడింది.

వాస్తవానికి 108 అంబులెన్స్ సేవలు అన్ని వర్గాల ప్రజలకు చాలా బాగా ఉపయోగపడుతున్నాయి. ఎవరైనా రోడ్డు ప్రమాదానికి గురైనా, గర్భిణులు ఆసుపత్రులకు సకాలంలో చేర్చాలన్నా 108 అందరికి అందుబాటులో ఉండేది. కొంతకాలంగా 108 సేవలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. మారుమూల పల్లెల్లో సైతం ఈ వాహనాలు సేవలందిస్తుండగా కొంతకాలంగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇప్పుడున్న వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతుండడంతో తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగితే అత్యవసర సేవల కోసం ఎదురు చూస్తుంటే క్షతగాత్రులకు తీవ్ర నిరాశ తప్పడం లేదు. గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. కొంతమంది ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో భారీగా సొమ్మును సమర్పించుకోవాల్సి వస్తుండడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరమ్మతులకు గురై కాకినాడ డిఎం అండ్ హెచ్ఒ కార్యాలయం వద్ద ఉన్న వాహనాలు

వాహనాలకు కానరాని ఫిట్‌నెస్

అన్ని వాహనాలూ ఫిట్‌నెస్ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రస్తుతం సామర్లకోట, సర్పవరం, తొండంగి వాహనాలు కొన్ని రోజులుగా మరమ్మతులకు గురై మూలకు చేరాయి. జిల్లా కేంద్రం కాకినాడ డిఎం అండ్ హెచ్ఒ కార్యాలయం వద్ద మూలుగుతున్నాయి. వాటిని మరమ్మతులు చేయించలేక యాజమాన్యం చేతులెత్తేసిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఈ మూడు ప్రాంతాల్లో ప్రస్తుతం 108 సేవలు నిలిచిపోయాయి. ఐదేళ్ల నుంచి అన్ని వాహనాలు ఫిట్‌నెస్ లేకుండా ఉన్నాయి. దాదాపు జిల్లాలో ఉన్న అన్ని వాహనాలు మేజర్ మరమ్మతులకు గురవుతున్నాయి. కాకినాడ జిల్లాలో 10 వరకు 2016లో ఇచ్చిన వాహనాలు ఉండగా మరో 10 వాహనాలు 2020లో సమకూర్చారు. 3 లక్షల కిలోమీటర్లు దాటితే పాత వాహనాల స్థానంలో కొత్త వాహనాలను అందుబాటులోకి తీసుకురావాలి. ఇప్పుడున్న వాహనాలన్నీ దాదాపు 4 లక్షల కిలోమీటర్ల వరకూ చేరుకున్నాయి. దీంతో తరచూ పిఠాపురం, జగ్గంపేట, కాకినాడ రూరల్, జగన్నాధపురం వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. నిత్యం ఇవి షెడ్డుకి వెళ్లి వెళ్లి ఏదో ఒక మరమ్మతు చేయించుకోవాల్సి వస్తోంది. దీంతో అత్యవసర సేవలు సామాన్యులకు అరకొరగానే అందుతున్నాయి. ప్రభుత్వానికి, కాంట్రాక్టు సంస్థకు అనేకసార్లు సమస్యలు విన్నవించినా 108 సేవలను మెరుగు పరిచేందుకు ఎటువంటి చర్యలూ తీసుకోవడానికి ముందుకు రాని పరిస్థితి ఏర్పడిందని సిబ్బంది వాపోతున్నారు.

నిలిచిన ఫిట్‌నెస్ పరీక్షలు

జిల్లాలో ఉన్న పలు వాహనాలు ఎనిమిదేళ్ళ పైబడి సేవలు అందిస్తున్నాయి. కొత్త వాహనాలకు మొదటి రెండేళ్లు ఫిట్‌నెస్ పరీక్షలు అవసరం ఉండదు. ఆ తర్వాత నుంచి ఏడాదికి ఒకసారి ఈ పరీక్షలు చేయాల్సి ఉంది. కానీ గత కొన్నేళ్ల గా అరబిందో కాంట్రాక్ట్ సంస్థ పరీక్షలు చేయించడం లేదు. ఈ జిల్లాలోని పలు వాహనాలు తరచూ మురాయిస్తున్న నేపథ్యంలో పలు సందర్భాల్లో పక్క జిల్లాల వాహనాలను రప్పిస్తున్నారు. దీంతో క్షతగాత్రులు సరైన సమయానికి ఆసుపత్రులకు చేరలేకపోతున్నారు. తగిన సామర్థ్యం లేకపోవడంతో సకాలంలో ఆసుపత్రులకు చేర్చలేని పరిస్థితి నెలకొంటుంది. ఇలా అత్యవసర సేవలు అరకొరగానే అందుతున్నాయి. మరోవైపు సిబ్బంది వేతనాలు పెంచుతామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినా నేటికీ అమలు కాలేదు. రూ.4 వేలు వేతనం పెంచుతామని గత ఏడాది నవంబర్లో ప్రభుత్వం వాగ్దానం చేసినా నేటికీ నెరవేర్చలేదు. టిఎ, డిఎలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదు. ఇఎస్ఐ అమలు చేయడం లేదు. పిఎఫ్ కూడా యాజమాన్యం చెల్లించడం లేదు. ప్రభుత్వం యాజమాన్యం వాటా చెల్లిస్తామని చెప్పిన నేటికీ అమలు చేయలేదు.

నిరుపేదలకు పింఛన్లతో భరోసా

ప్రజాశక్తి - కాజులూరు

నిరుపేదల బతుకుల్లో ఎన్‌టిఆర్ పింఛన్లు భరోసాగా నిలుస్తున్నాయని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన అధికారులతో కలిసి పాల్గొన్నారు. జగన్నాథగిరిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి సోమవారం ఆయన పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 62 లక్షల 95 వేల మందికి రూ.32,520 కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన వికలాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తున్నామన్నారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్న క్యాంటీన్‌లను పునరుద్ధరించి కేవలం రూ.5తో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీరుస్తున్నామన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి కలిగించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎంపిటిసి కొప్పన లక్ష్మి, ఎంపిడిఒ జె.రాంబాబు, దేగల వెంకట సతీష్, పంచాయతీ మల్లెల శ్రీనివాస్ సెక్రటరీ, సచివాలయ సిబ్బంది సూరంపూడి దుర్గాభవాని, మల్లాడి ప్రబంధ, చంటి, పెరవలి సంజీవరావు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి సుభాష్

గండేపల్లి ప్రతి నెలా ఒకటో తేదీన నిరుపేదల ఇళ్ల వద్దకే పింఛన్లు అందిస్తూ కూటమి ప్రభుత్వం నిరుపేదలకు భరోసాగా నిలుస్తోందని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. సోమవారం మల్లేపల్లిలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పోతుల మోహనరావు, అడబాల భాస్కరరావు, కుంచే రాజా, సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, ఎంపిడిఒ కర్రి చంద్రరావు, యర్రంశెట్టి బాబ్జి, దిడ్డి చిన్న శ్రీను, రామకుర్తి నరసింహ, కొల్లు త్రిమూర్తులు, కాటేపల్లి భద్రం, తెలగరెడ్డి భద్రం పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ప్రాజెక్ట్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పిఠాపురం

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు మహాసభ స్థానిక సూర్యరాయ విద్యానంద గ్రంథాలయ ఆవరణలో జిల్లా అధ్యక్షురాలు దడాల పద్మ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.శేష బాబ్జి, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.చంద్రావతి, సిఐటియు మండల కార్యదర్శి కుంచే చిన్న మాట్లాడారు. ఎన్నికల ముందు అంగన్‌వాడీల 42 రోజుల సమ్మె సమయంలో టిడిపి ఇచ్చిన హామీలను నేడు అధికారంలోకి వచ్చి 15 నెలల గడుస్తున్నా నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పిఠాపురం ప్రాజెక్ట్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా దడాల పద్మ, కుంచే చిన్న, అధ్యక్ష కార్యదర్శులుగా జి.విజయశాంతి, డి.తులసిదేవి, కోశాధికారిగా రామలక్ష్మి, ఉపాధ్యక్షులుగా నళిని, డి.సత్యవతి, ఆర్.బేబీ, గంగా లక్ష్మి, సహాయ కార్యదర్శులుగా ప్రజావాణి, వెంకటలక్ష్మి, ప్రభావతిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గొల్లప్రోలు కార్యదర్శి నందీశ్వరరావు పాల్గొన్నారు.

ఎన్నికైన ప్రాజెక్ట్ కమిటీ నూతన కార్యవర్గం

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఉమ్మడి జిల్లా ఈగల్ డిపార్ట్మెంట్ ఇన్‌స్పెక్టర్ పి.వి.సూర్య మోహన్‌రావు అన్నారు. సోమవారం స్థానిక మహారాణి కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.జ్యోతిర్మయి అధ్యక్షతన మాదకద్రవ్యాల అనర్థాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ఎన్‌డిపిసి యాక్ట్ 1985, మాదకద్రవ్యాల దుర్వినియోగం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, యువత మాదకద్రవ్యాలకు బలవుతున్న సంఘటనలను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జ్యోతిర్మయి మాట్లాడుతూ యువత భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు. సిఐ విజయ శంకర్, ఎస్ఐ వి.మౌనిక, కో-ఆర్డినేటర్ ఆంజనేయులు, అధ్యాపకులు ప్రసంగించారు.

సదస్సులో ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ జ్యోతిర్మయి

ఇద్దరు రత్నగిరి ఉద్యోగుల సస్పెన్షన్

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ఇద్దరు ఉద్యోగులు సస్పెన్షన్‌కు గురయ్యారు. రెండు రోజుల కిందట డిగ్రీ కళాశాలలో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న అధ్యాపకుడు లక్ష్మణ్ ఒక విద్యార్థినికి వేధింపుల మెసేజ్ పెట్టిన కారణంగా అతడిని, నూతన నమూనాలయంలో శాశ్వత ఉద్యోగి ముని రాజేంద్రప్రసాద్ మద్యం సేవించి విధులు నిర్వహిస్తున్న బయల్పడిన కారణంతో అతడిని సస్పెండ్ చేసినట్టు ఇఒ సుబ్బారావు తెలిపారు.

ఆదిత్యలో 10 రోజుల శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల 3వ సంవత్సరం విద్యార్థులకు ఇన్ఫోసిస్, సెంటమ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన 'ఎంపవరింగ్ నెక్స్ట్ జనరేషన్' అనే స్కిల్ ప్రోగ్రాం ప్రారంభమైనట్టు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. 10 రోజుల పాటు జరిగే ఈ ప్రోగ్రాంలో విద్యార్థులకు వ్యక్తిత్వ నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచన, ఉద్యోగ నైపుణ్యాలు మొదలైన అంశాలపై ఇన్ఫోసిస్ ప్రతినిధులు కె.అవినాష్, ఎం.జగదీశ్ కుమార్ శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌టివిఎస్.కుమార్ మాట్లాడారు. డీన్ ఎవి.మాధవరావు, అసోసియేట్ డీన్ పొన్నాడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి కాకినాడ రూరల్

ఈ నెల 13న నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాది యనమల రామం పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సివిల్ కేసులతో పాటు రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు కూడా పరిష్కారం అవుతాయన్నారు. కక్షిదారులకు సమన్యాయం, సత్వర న్యాయం లోక్ అదాలత్ ద్వారా లభిస్తుందన్నారు. ఇక్కడ పరిష్కారమైన కేసులకు కోర్టులకు చెల్లించిన ఫీజు కూడా తిరిగి ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, డాక్టర్ శిరీష, ఎస్.శ్రీనగేష్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



నూతనంగా ఎన్నికైన కార్మిక సంఘం కమిటీ

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తిరిగి ప్రారంభిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఈ నెల 15న విజయవాడలో తలపెట్టిన లేబర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల సిఐటియు కార్యదర్శి ఓరుగంటి నందీశ్వరుడు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని చేబ్రోలులో ఏర్పాటు చేసిన సీతారామ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం, ఇచ్చిన హామీలు అమలు చేయలేక తాత్సారం చేస్తోందని, జిఒ నెంబర్ 12, 14 మెమో రద్దు చేయాలని, సెస్ ద్వారా వచ్చిన డబ్బును భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి మాత్రమే వినియోగించాలని, ప్రభుత్వ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించే వరకూ పోరాటం ఆగదన్నారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు పి.రమణ, టి.రవిబాబు, వి.కొండ, వి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు 48 అర్జీలు

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక పాడా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాడా పీడీ ఎ.చైత్రవర్షిణి పాల్గొని ప్రజలు నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 48 అర్జీలు అందాయన్నారు. ఇందులో రెవెన్యూ 18, మున్సిపాలిటీ 12, పిఆర్ 7, ఇతరాలు 11 వచ్చాయని ఆమె తెలిపారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

పాలసీల విక్రయంలో ఏజెంట్ల పాత్ర కీలకం

ప్రజాశక్తి-పిఠాపురం

జీవిత బీమా పాలసీలు విక్రయించడంలో ఏజెంట్ పాత్ర కీలకమని పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు అన్నారు. ఎల్ఐసి కార్యాలయంలో భారతీయ జీవిత బీమా వారోత్సవాల్లో సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. పాలసీలు తీసుకోవడంలో ప్రతి ఒక్కరూ ముందుకు వస్తున్నారని, పొదుపుతో పాటు కుటుంబానికి ఆర్థిక భద్రత ఉండడానికి ఎల్ఐసి పాలసీలు ఎంతో ఉపయోగ పడుతున్నాయన్నారు. బ్రాంచ్ మేనేజర్ జూపూడి రాము మాట్లాడుతూ ఎల్ఐసి ద్వారా వచ్చే ఆదాయం దేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందన్నారు. కౌన్సిలర్ బొజ్జ రామయ్య, ఎబిఎం వి.శ్రీనివాస్, ఎఒలు సుబ్రహ్మణ్యం, రూప, వర్ధినీదేవి, శ్రీనివాస్, ప్రవళిక, ప్రసాద్, చాముండేశ్వరి, పావని పాల్గొన్నారు.

రాజ్యాంగ వ్యవస్థలు బలోపేతం కావాలి

ప్రజాశక్తి-కాకినాడ

భారత ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించాలని, రాజ్యాంగ వ్యవస్థలు బలోపేతం కావాలని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం సాయంత్రం సుందరయ్య భవన్‌లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం, ఎన్నికల కమిషన్, ప్రజాస్వామ్యం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వేదిక కన్వీనర్ అయితా బత్తుల రామేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాది జవహర్ ఆలీ మాట్లాడారు. దేశంలో తాజా పరిణామాలు ప్రజాస్వామ్య సౌధాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ నియామకం విషయంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు స్థానం లేకుండా చేశారని విమర్శించారు. బీహార్‌లో ఓట్ల తొలగింపు విషయమై ఎన్నికల సంఘం వివరణ సంతృప్తికరంగా లేదన్నారు. మన దేశంలో ప్రభుత్వం పాలకులు విఫలమైనప్పుడు ప్రజలే ముందుకు వచ్చి దేశాన్ని సరైన మార్గంలో నడిపిస్తారని తెలిపారు. యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర్ వర్మ, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ మలసాని శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ప్రభావతి, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, ఐఎన్‌టియుసి నాయకుడు తాళ్లూరి రాజు, రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ కాశి రామారావు, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్.వర్మ, రిటైర్డ్ ఎంపిడిఒ రాఘవ, ఐద్వా నగర కార్యదర్శి కె.నాగజ్యోతి, ఆప్ నేత కృష్ణ మోహన్, అడ్వకేట్ రఘు, భయ్యా కుమార్ మాట్లాడారు. ఈ నెల 15న అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినం సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో పలివెల వీరబాబు, మలకా వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, జి.ప్రసాద్, పాకా చంద్రరావు, పిల్లి రామారావు, వాలిశెట్టి శ్రీను, లక్ష్మీపతి, ఎం.కృష్ణారావు, కొండలరావు, పండూరి జయకృష్ణ, దుంపల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రముఖ న్యాయవాది జవహర్ ఆలీ

దళిత శ్మశాన వాటికను గుర్తించాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

పోలేకుర్రు పంచాయితీ తూర్పు పేటలో ఆక్రమణకు గురైన దళితుల శ్మశాన వాటికను గుర్తించాలని ఆ గ్రామస్తులు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు లంక నాగరాజు, పలివెల నూకరాజు, దాసరి వీరబాబు, సిరా చిన్నారావుతో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు అధికారులతో మాట్లాడారు. సర్వే నెంబరు 80లో గతంలో దళితులకు ఎకరం శ్మశాన స్థలం ఉండేదని, ప్రస్తుతం అది అర ఎకరం కూడా లేదన్నారు. మరణించిన వారిని తీసుకెళ్లడానికి దారి మార్గం లేకుండా ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థలాన్ని సర్వే చేయించి గ్రామస్తుల ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. దుప్పి అదృష్టదీపుడు తదితరులు పాల్గొన్నారు.

డిటి సూరిబాబుకు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

కూటమి ప్రభుత్వంలో రైతులకు అప్పులే

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

కూటమి ప్రభుత్వంలో రైతులకు అప్పులే మిగిలాయని వైసిపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు విమర్శించారు. సోమవారం మండలంలో పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. నాయకులను కార్యకర్తలను కలిశారు. ఒమ్మంగిలో సుంకర పత్తిపాడు భార్య ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఒమ్మంగిలో వైసిపి నాయకులను కలిసిన అనంతరం గిరిబాబు మాట్లాడుతూ మండలంలో వెయ్యి టన్నుల యూరియా అవసరం అయినప్పటికీ 400 టన్నులు యూరియా సరఫరా చేసి రైతులను కష్టాలపాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బెహరా దొరబాబు, రామిశెట్టి నాని, రెడ్డి నాయుడు, దొడ్డి సత్యనారాయణ, కొప్పన వెంకన్న బాబు పాల్గొన్నారు.

గ్రామస్తులతో గిరిబాబు

ఆదిత్యలో ఆప్టికల్ సొసైటీ విద్యార్థి విభాగం

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ ఆప్టికల్ సొసైటీ ఆఫ్ అమెరికా ఆప్టికా విద్యార్థి విభాగం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. డిప్యూటీ ప్రో ఛాన్సలర్ విద్యార్థి విభాగ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రస్తుతం ప్రపంచంలో ఆప్టిక్స్ మరియు ఫోటోనిక్స్ యొక్క ప్రాముఖ్యత ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఈ అధ్యాయం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో వివిధ శాస్త్రీయ కార్యక్రమాలు, పోటీలో పాల్గొనే అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సౌరభ్ రాయ్, విసి డాక్టర ఎంబి.శ్రీనివాస్, ప్రో వైస్-ఛాన్సలర్లు డాక్టర్ రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, రిజిస్ట్రార్. ఎస్.సురేష్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి.చిన్నా రామ్, డాక్టర్ ఎన్.రాజేశ్వరరావు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

హెచ్‌ఎంల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా రవి

ప్రజాశక్తి-కాకినాడ

ప్రధానోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా కాకినాడ అర్బన్ ఎంఇఒ చేవూరు రవి ఎన్నికయ్యారు. విజయవాడ లయోలా కళాశాల వద్ద ఉన్న ఎస్‌జె సెంటర్‌లో సోమవారం సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా చెవ్వూరి రవి, ప్రధాన కార్యదర్శిగా గుంటూరు జిల్లాకు చెందిన గుత్తా శ్రీనివాసరావు, కోశాధికారిగా అనంతపురం జిల్లాకు చెందిన కె.వి.భాస్కర రెడ్డి, గౌరవాధ్యక్షునిగా కర్నూలు నుండి ఓంకార్ యాదవ్ ఎన్నికయ్యారు.



ఎన్నికైన రవిని అభినందిస్తున్న నాయకులు

శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-గండేపల్లి

ప్రతి ఒక్కరిలో శారీరక దఢత్వం పెంచుకోవాలని ఎస్ఐ శివ నాగు తెలిపారు. సోమవారం ఆరోగ్యమే మహాభాగ్యం అన్న స్ఫూర్తితో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య అవగాహనతో పాటు, ప్రజల్లో శారీరక దఢత్వం, ఫిట్‌నెస్ ప్రాధాన్యతపై స్ఫూర్తిని నూరిపోసేలా ఈ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పిల్లలకు సైకిల్ ముద్దు మోటార్ వాహనాలు వద్దు బ్రో అంటూ వారినీ ప్రోత్సాహించారు.

రామచంద్రపురంను కాకినాడ జిల్లాలో కలపాలి

ప్రజాశక్తి-కాకినాడ

రామచంద్రపురం నియోజకవర్గంలోని గంగవరం మండలం, రామచంద్రపురం మండలాలను కాకినాడ జిల్లాలో కలపాలని ఎంపిపిలు అంబటి భవాని, పంపన నాగమణి, రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో రెండు మండలాల నుంచి సర్పంచులు, ఎంపిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు విన్నవించారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాకినాడకు అతి సమీపంలో ఉన్న రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలోనే కలపాలని వారు కోరారు. కోనసీమ జిల్లాకు రామచంద్రపురం నియోజకవర్గానికి మధ్యలో గోదావరి ఉండడం వల్ల ఏ అవసరమైనా జిల్లా కార్యాలయాలకు వెళ్ళాలంటే యానాం మీదుగా తిరిగి వెళ్లాలని, అది ఎంతో వ్యయ ప్రయాసలతో కూడినదన్నారు. నియోజకవర్గాన్ని కోనసీమ జిల్లా నుంచి వేరు చేసి కాకినాడ జిల్లాలో కలపాలని కోరారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి - సామర్లకోట

హుస్సేన్‌పురం గ్రామానికి చెందిన చల్లా లక్ష్మికి రూ.49,920 సిఎం సహాయ నిధి చెక్కును పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అందజేశారు. సోమవారం లక్ష్మికి వైద్య ఖర్చుల నిమిత్తం ఈ సాయం అందజేశారు. ఈ కార్యక్రమం చల్లా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవుని హుండీల ఆదాయం రూ.1.69 కోట్లు

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం సత్య దేవుని హుండీలలో వేసిన కానుకల లెక్కింపు ద్వారా రూ.16,90,6902 ఆదాయం లభించిందని ఇఒ వీర్ల సుబ్బారావు తెలిపారు. చైర్మన్ ఐ వి రోహిత్ ఆధ్వర్యంలో సోమవారం సిబ్బంది 32 రోజుల్లో వివిధ హుండీలలో వచ్చిన కరెన్సీని లెక్కించారు. ఈ లెక్కింపులో కరెన్సీతో పాటుగా 39 గ్రాముల బంగారం, 765 గ్రాముల వెండి లభించినట్టు ఇఒ తెలిపారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్ బాబూరావు, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు

పంచాయతీలో అభివృద్ధి పనులకు ఆమోదం

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరంలో పంచాయతీకి సంబంధించిన పలు అభివృద్ధి పనులకు పాలకమండలి సభ్యులు ఆమోదించారు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎస్.కుమార్ రాజా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కార్యదర్శి వి.చక్రవర్తి పరిపాలన, పలు అభివృద్ధి పనులకు సంబంధించి 12 అంశాలను సభ్యులు ఆమోదం కోసం ప్రవేశపెట్టారు. ఈ అంశాలపై సభ్యులందరూ చర్చించి ఆమోదించినట్లు కార్యదర్శి చక్రవర్తి తెలిపారు.

నేరాలు ఘోరాలు

రైలు ఢీకొని వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు పట్టణంలో బసివిరెడ్డి పేట ఇందిరానగర్ ల మధ్య ఉన్న రైల్వే ట్రాక్ దాటుతూ వందే భారత్ రైలు ఢీకొని వృద్ధురాలు మృతి చెందింది. ఈ ఘటన సోమవారం చోటు చేసుకుంది. మృతురాలు తాడేపల్లిగూడెం మండలం తెలికిచర్లకు చెందిన రేకపల్లి సీతమ్మగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని జీఆర్పి ఎస్ఐ పి.అప్పారావు తెలిపారు.

పింఛను సొమ్ముతో ఉద్యోగి పరార్

ప్రజాశక్తి - రాజానగరం

పింఛను సొమ్ముతో సచివాలయ ఉద్యోగి పరారయ్యాడు. ఈ ఘటన రంగంపేట మండలం చంద్రేడులో సోమవారం చోటు చేసుకుంది. జుత్తక గణేష్ చంద్రేడు సచివాలయంలో వెటర్నరీ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతి నెలా పింఛన్ల పంపిణీ విధులనూ గణేష్ నిర్వహిస్తున్నాడు. సెప్టెంబర్ నెలకు సంబంధించిన పింఛను సొమ్ము రూ.2,13,500ను గత నెల 30న గణేష్‌కు అందించారు. సోమవారం లబ్ధిదారులకు ఈ సొమ్మును పంపిణీ చేయాల్సి ఉంది. గణేష్ సోమవారం విధులకు గైర్హాజరయ్యాడు. సెల్‌ఫోన్ సైతం స్విచ్ఛాఫ్ చేశాడు. దీనిపై ఎంపిడిఒ వి.సాయిబాబు విచారణ చేపట్టారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. చంద్రేడు గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.వెంకన్నబాబు ఫిర్యాదు మేరకు పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వెటర్నరీ అసిస్టెంట్ గణేష్‌ను సస్పెండ్ చేసినట్లు ఎంపిడిఒ తెలిపారు. చంద్రేడు గ్రామంలోని పింఛన్లదారులకు ఇబ్బందులు రాకుండా కొత్త పిడిఒని నియమించి పింఛన్లలను పంపిణీ చేశారు. గణేష్ గతంలో పని చేసిన పెదపూడి మండలంలో ఇలాంటి చర్యలకు పాల్పడినట్లు గుర్తించారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిషాలోని నవరంగపూర్ జిల్లాకు చెందిన బైదనాద్ జానీ (17) మండలంలోని ఎకె.మల్లవరం గ్రామానికి చెందిన ముదునూరి ధనుంజయ వర్మ చేపల చెరువు వద్ద కూలి పని చేస్తుంటాడు బైదనాత్ జానీకి ప్రేమ వ్యవహారం, ఆర్థిక ఇబ్బందులతో చేపల చెరువు వద్ద ఉన్న వేప చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకి పాల్పడ్డాడు. అతడి తండ్రి మాన్ బాత్ జానీ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి-గండేపల్లి

ప్రేమ విఫలమై బి.టెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్ఐ శివనాగు తెలిపారు. పార్వతీపురం జిల్లా సాలూరుకు చెందిన జి.మనోజ్ (21) సూరంపాలెంలో ఒక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలో బిటెక్ సెకండియర్ చదువుతున్నాడు. ప్రేమ విషయంలో విఫలం కావడతో ఆదివారం హాస్టల్లో బెడ్‌షీట్, టవల్‌తో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మనోజ్ తల్లి అన్నపూర్ణ ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

వివాహిత అదశ్యంపై ఆమె తల్లి ఎర్రగోగిల పార్వతి సోమవారం సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రఘుదేవపురం గ్రామానికి చెందిన మేడిశెట్టి శివకృష్ణతో తన మూడో కుమార్తె రత్నకుమారిని ఇచ్చి వివాహం చేసినట్టు పార్వతి తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 17న భర్త శివకృష్ణ కొడుతున్నట్లు తన కుమార్తె రత్నకుమారి ఫోన్ చేసి చెప్పిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. విషయం అడగడానికి అల్లుడు శివకృష్ణకు ఫోన చేసినా స్పందించలేదన్నారు. చుట్టుపక్కల వారికి ఫోన్ చేసి అడుగగా తన కుమార్తె కనిపించట్లేదని తెలిసిందన్నారు. అప్పటి నుంచి బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ దొరకలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు.

ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి -తాళ్లరేవు

మండలంలోని జాతీయ రహదారి 216పై సోమవారం రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బైపాస్‌లోని సూర్య ఆస్పత్రి ఎదురుగా రోడ్డు దాటుతున్న వ్యక్తిని కాకినాడ నుంచి వెళుతున్న ఆటో ఢీ కొట్టింది. గాయపడిన వ్యక్తిని అదే ఆటోలో తాళ్లరేవు సిహెచ్‌సికి తరలించారు.

వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక బ్యాంక్ కాలనీలో కిరాణా షాపు నడుపుతున్న వృద్ధురాలు బూరా లక్ష్మి మెడలో నుంచి గుర్తు తెలియని దుండగుడు 4.5 కాసుల బంగారు గొలుసు బలవంతంగా లాక్కుని పరారయ్యాడని పోలీసులు తెలిపారు. ఆదివారం రాత్రి ఈ సంఘటన జరిగిందన్నారు. సామాన్లు కొనుక్కోవడానికి వచ్చినట్టు నటించి ఒకేసారి ఆమె మెడలో గొలుసు లాక్కుని పరారయ్యాడన్నారు. ఎస్ఐ వి.మౌనిక కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నగలు, వెండి వస్తువుల చోరీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరం గ్రామంలోని గ్రంధాలయం వీధిలో ఒక ఇంట్లో చోరీ జరిగింది. బంగారు నగలు, వెండి వస్తువులను గుర్తుతెలియని వక్తులు దొంగిలించారు. సిఐ టి.గణేష్ తెలిపిన వివరాల మేరకు వంకా బాలకృష్ణ, వంకా సాహిత్య భార్యాభర్తలు. వారు గ్రంథాలయం వీధిలో నివాసం ఉంటున్నారు. ఇంటి వద్ద పిల్లలకు ట్యూషన్ చెప్పుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం ఉదయం ఎప్పటి లానే పిల్లలను స్కూల్‌కు పంపింది. భర్త ఆఫీసుకు వెళ్లాడు. ఆ తరువాత ఇంటి తలుపులు గడియపెట్టి పైఅంతస్తులో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లింది. గంట తరువాత తిరిగి తను ఉంటున్న పోర్షన్‌కు వచ్చింది. ఇంట్లో బీరువా తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించింది. బీరువాలో ఉంచిన సుమారు ఐదున్నర కాసుల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు కనిపించలేదు. దొంగలు పడినట్టు గుర్తించింది. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఘటనా స్థలాన్ని సిఐ టి.గణేష్, ఎస్ఐ బి.హరిబాబు సిబ్బందితో కలిసి పరిశీలించారు. క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని సిఐ తెలిపారు.

యానాం వార్తలు

సిఎం రంగసామికి వినతిపత్రం అందిస్తున్న తోటరాజు తదితరులు

సిఎం రంగసామికి సమస్యలపై వినతి

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గ పరిధిలో అపరిష్కతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ప్రముఖ వ్యాపారవేత్త తోట రాజు సోమవారం పుదుచ్చేరి సిఎం రంగసామికి ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి ఒఎన్‌జిసి పైపులైన్ ప్రమాదానికి సంబంధించి తీర గ్రామ ప్రాంతాల బాధితులకు పరిహారం చెల్లించాలని, ఆ విధంగా దరియాలతిప్పలోని అన్ని గ్రామాల రైతులకూ పరిహారం ఇవ్వాలని కోరారు.

ఎస్‌పి వరదరాజన్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - యానాం

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌పి వరదరాజన్

యానాం నియోజకవర్గ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యతనిస్తానని నూతన ఎస్‌పి కె.వరదరాజన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన యానాం ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. పోలీసు యంత్రాంగం 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ప్రణాళికాబద్ధంగా విధుల నిర్వహణకు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు పారదర్శకత, సమర్థతను పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

కొనసాగిన మున్సిపల్ సిబ్బంది అందోళన

ప్రజాశక్తి - యానాం

యానాం మున్సిపాలిటీలో పని చేస్తున్న సిబ్బంది వేతనాల కోసం చేస్తున్న అందోళన రెండు రోజుల సెలవుల తర్వాత సోమవారం మళ్లీ ఉద్యమ బాట పట్టారు. ప్రభుత్వం మున్సిపల్ సిబ్బందికి వేతనాలు అందించకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆందోళన బాట పట్టారు. స్థానిక జెండా స్తంభం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకూ సిబ్బంది ఆందోళన చేస్తున్నారు. ఈ శిబిరం వద్ద స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్ధాని దినేష్, కాటంశెట్టి రామ్మూర్తి, చెక్కల అరుణ్ కుమార్, విసికె పార్టీ నాయకులు మెల్లం చిన్న తదితరులు పాల్గొన్నారు.

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్‌ఎ యనమల దివ్య

200 మంది టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-తుని

కోటనందూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వెలగా వెంకట గంగాధర రంగనాయకులు, వెలగా వెంకట కృష్ణారావు ఆధ్వర్యంలో 200 మంది వైసిపిని వీడి టిడిపిలో చేరారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, తుని ఎంఎల్‌ఎ యనమల దివ్య వారికి టిడిపి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధిని, సంక్షేమం చూసి పార్టీలో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చింతంనీడి అబ్బాయి, గాడి రాజబాబు, అంకంరెడ్డి రమేష్, దంతులూరి చిరంజీవి రాజు, గాడి ప్రసాద్, దార్ల గోపి, పంపన బోయిన యర్రయ్య, పంపన బోయిన శివ, అంకారెడ్డి వెంకటేష్. మూరా దేవదానం, కడితి నూకరాజు పాల్గొన్నారు.

హార్వెస్ట్‌లో ఘనంగా పౌష్టికాహార దినోత్సవం

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని హార్వెస్ట్ కాన్సెప్ట్ పాఠశాలలో ప్రపంచ పౌష్టికాహార దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్లు వి.సత్యానంద రెడ్డి, పి.సత్యమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ బి.అనిల్ రవీంద్ర మాట్లాడుతూ సమతుల్య పోషకాహారం శరీర పెరుగుదలకు, వ్యాధుల నివారణకు మెరుగైన ఆరోగ్యం కోసం చాలా అవసరమన్నారు. సరైన పోషకాహారం రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసి వ్యాధులను నివారిస్తుందన్నారు. రోజువారీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాలు, పప్పులు, పాల ఉత్పత్తులు ఉండేలా చూసుకోవాలని సూచించారు.

అన్న క్యాంటీన్‌లో అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సోమవారం అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. దాతల సాయంతో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా టిడిపి నేత పాలచర్ల నాగేంద్ర చౌదరి సాయంతో చేపట్టిన అన్నదానంలో ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ పాల్గొని పేదలకు ఆహారాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, కందుల చిట్టిబాబు, కుంచె రాజా పాల్గొన్నారు.

సంతాప సభలో ప్రసంగిస్తున్న ఎంఎల్‌ఎ చినరాజప్ప

ఆదినారాయణ మృతికి ఎంఎల్‌ఎ సంతాపం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రముఖ సంగీత విద్వాంసులు పెనుమర్తి ఆదినారాయణ మృతికి ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప సంతాపం తెలిపారు. సోమవారం నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొమ్మన అమ్మన్న అధ్యక్షతన మహాలయ పేటలో నిర్వహిరంచిన ఆదినారాయణ సంతాప సభలో ఆయన ప్రసంగించారు. ఈ సభ ప్రారంభానికి ముందు ఆదినారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, సిఐటియు నాయకులు డి.కాంత్ కుమార్, కూనిరెడ్డి అరుణ, సిపిఎం నాయకులు సిరపరపు శ్రీనివాస్, నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సుందరపల్లి గోపాలకృష్ణ, గుడివాడ సింహాచలం పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

పలుచోట్ల సోమవారం ఎంఎల్‌ఎలు, ప్రజాప్రతినిధులు రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెడుతూ రేషన్ వ్యవస్థను ప్రక్షాళన చేసేలా లబ్ధిదారులకు స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేస్తున్నట్టు కాకినాడ సిటీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు పేర్కొన్నారు. జగన్నాథపురం రజక కమ్యూనిటీ హాల్లో ఆయన లబ్ధిదారులకు స్మార్ట్ రైస్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది తమ కూటమి ప్రభుత్వానికి వచ్చిన స్మార్ట్ ఆలోచన అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు జితేంద్ర, సూపరింటెండెంట్ కృష్ణకుమారి, ఎంఎస్ఒ శ్రీనివాస్, అనిల్ కుమార్, కూటమి నాయకులు మల్లిపూడి వీరు, పసగడుగుల శేషగిరిరావు, కొక్కిలిగడ్డ గంగరాజు, మండపాక దుర్గాప్రసాద్, గోరుసు వెంకట దుర్గారావు, బూడి ప్రకాష్, తెప్పల రామలింగేశ్వరరావు, ఇమామ్ సాహెబ్, సంగాని సత్యం, షేక్ అన్వర్, తాడిచర్ల వెంకటేశ్వరరావు, ఆయేషా బేగం, మనోహర్ గుప్తా, దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట సమాజ వికాసం కోసం పనిచేసే ప్రభుత్వం తమదని ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. సోమవారం మండలంలోని రామవరంలో ఆయన స్మార్ట్ రేషన్ కార్డులు, ఈశ్రమ్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్‌ఎ నెహ్రూ మాట్లాడారు. ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా క్యూఆర్ కోడ్‌తో రేషన్ కార్డులను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జెవిఆర్.రమేష్, వెలుగు ఎపిఎం ఉమా మహేశ్వరరావు, రామవరం ఎంపిటిసి దొడ్డ శ్రీను, జెడ్.రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు, టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, అడబాల వెంకటేశ్వరరావు,

కాకినాడలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ కొండబాబు

పోతుల మోహన్‌రావు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, జనసేన పార్టీ నాయకులు మొగిలి గంగాధర్ పాల్గొన్నారు.

తాళ్లరేవు ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్ కోరంగి పంచాయితీ సీతారామపురంలో స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. సర్పంచ్ పెయ్యాల మంగేష్ అధ్యక్షతన జరిగిన సభలో తహశీల్దారు పి.త్రినాథరావు, టేకుమూడి లక్ష్మణరావు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ జెడ్‌పిటిసి పొన్నమండ రామలక్ష్మి, నాయకులు వేగేశ్న భాస్కరరాజు, నడింపల్లి వినోద్, మోపూరి వెంకటేశ్వరరావు, సతీష్ రాజు, కొప్పిశెట్టి బాబి, చంటి, వాద్రేవు వీరబాబు, దత్తాత్రేయ వర్మ, కరిమల స్వామి, జక్కల ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని రేషన్ కార్డుదారులకు ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి, పద్మజ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, నూనె రామారావు పాల్గొన్నారు.

పెద్దాపురంలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ చినరాజప్ప

జగ్గంపేటలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

భవన కార్మికుల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

భవన నిర్మాణ కార్మికుల కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. కొత్తపల్లి ముప్పారపు అచ్చియమ్మ కళ్యాణ మండపంలో దారా సోమరాజు అధ్యక్షతన సోమవారం భవన, ఇతర కార్మిక ఫెడరేషన్ నాలుగోవ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రం నుంచి సిహెచ్.రాజ్ కుమార్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకుని ఐదు తీర్మానాలను ప్రవేశపెట్టారు. భవన నిర్మాణ కార్మికుల బోర్డును వెంటనే పునరుద్ధరించాలని, 50 ఏళ్లు నిండిన ప్రతి కార్మికునికీ పెన్షన్ అమలు చేయాలని, కార్మికులకు ఇళ్లు నిర్మించుకునేందుకు రుణాలు ఇవ్వాలని కోరారు. అనంతరం 30 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షునిగా మొగలి సూరిబాబు, కార్యదర్శిగా సిహెచ్.సాంబశివ కుమార్ ఎన్నికయ్యారు. సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కెవి.సత్యనారాయణ, కె.నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.అప్పారెడ్డి, జివిఎస్.రెడ్డి, బి.గంగాధర్ రావు, ఎ.వాసు, ఎ.సుబ్రహ్మణ్యం, సిహెచ్.చిన్ని, ఎం.సూరిబాబు, ఎస్.సింహాచలం, పి.విజయ్, ఎం.లక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపాధ్యాయులే గురువులు

ప్రజాశక్తి- శంఖవరం

విద్యార్థులకు తల్లిదండ్రుల తర్వాత చదువు చెప్పిన ఉపాధ్యాయుడే ప్రత్యక్ష గురువు అని, ఆ బాధ్యతలను ఎంతో బాధ్యతాయుతంగా నెరవేర్చిన అల్లాడ వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణను అభినందించాలని ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ సత్య ప్రభ అన్నారు. సోమవారం సత్యదేవుని ఆధ్వర్యంలో హైస్కూల్ ఆవరణలో ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ సత్యప్రభ పాల్గొని ప్రసంగించారు. సత్యదేవ విద్యాసంస్థల కరస్పాండెంట్, ఇఒ వీర్ల సుబ్బారావు మాట్లాడుతూ హెచ్‌ఎం వెంకటేశ్వరరావు ఇక్కడే పుట్టి పెరిగి ఈ స్కూల్లో చదివి ఉపాధ్యాయునిగా, హెచ్‌ఎంగా సేవలందించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ వెంకటరమణ, సర్పంచ్ కుమార్ రాజా, టిడిపి నాయకులు పర్వత సురేష్, మిరపల నరసయ్య. బి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత ద్వారానే సంఘం బలోపేతం

ప్రజాశక్తి - పెద్దాపురం

కార్మికులందరూ ఐక్యతగా ఉన్నప్పుడే కార్మిక సంఘం బలోపేతం అవుతుందని పాండవ గిరి పెయింటింగ్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు నీలం శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక సినిమా సెంటర్‌లోని ముప్పన వారి బంగ్లాలో సంఘం అధ్యక్షుడు వడ్డి సత్యనారాయణ అధ్యక్షతన పాండవ గిరి పెయింటింగ్ వర్కర్స్ సర్వసభ్య సమావేశంలో ఆయన ప్రసంగించారు. కార్మికులందరూ కలిసికట్టుగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కార్మికులందరూ ఐక్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. యూనియన్ నాయకులు ఆర్టిస్ట్ గూనూరు రమణ, కరణం అప్పన్న, సిహెచ్.చందు, సిహెచ్.చంద్రశేఖర్, గొల్ల భద్రరావు, వల్లపు శేఖర్, కడియాల కిషోర్, కె.రామకృష్ణ, పోలేపల్లి రమేష్, శివ, రవి, గరికపాటి రాజు, మహేష్ పాల్గొన్నారు

సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని వైసిపి మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పలు గ్రామాల్లో పర్యటించి పథకాలు ఏమేరకు అందుతున్నాయి అనే విషయమై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అందరికీ అమలయ్యే వరకు గ్రామస్థాయిలో పోరాటాలు చేసి ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడారి సతీష్, కంబాల యాకబ్, పెనుమల్లు పాపిరెడ్డి, కారే శ్రీనివాస్, జ్యోతుల బాబులు, కందులూరి నేరెళ్ల రెడ్డి, యాదాల నాగేంద్ర, కారే కిరణ్, బండి సత్తిబాబు, కొయ్య స్వామి, యాదాల శివ, కాళ్ల గోవిందు, వేమగిరి ఆనందరావు, చెల్లూరి రాము, సాక చిన్నబ్బాయి, మేక నాని పాల్గొన్నారు

వనరులు దోచి పెడుతున్న కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రాష్ట్రంలో వనరులన్నీ ప్రైవేట్ సంస్థలకు అప్పనంగా ఇచ్చేస్తూ ప్రభుత్వం దోచిపెడుతోందని వైసిపి మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ జమ్మలమడక నాగమణి విమర్శించారు. ఆమె సోమవారం పాత్రికేయులతో మాట్లాడారు. శ్రీకాకుళంలోని పలు ప్రాంతాల్లో సముద్రపు ఇసుకలో ఖనిజాల వేరు చేసి ఎగుమతులు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని ఆమె తప్పు పట్టారు. గతంలో కృష్ణా, గోదావరి బేసిన్‌లో చమురు, గ్యాస్ వనరులను ప్రైవేట్ సంస్థలకు ఇచ్చేశారని, రూ.లక్షల కోట్ల ఆదాయ మార్గాలు ఉన్నా వాటిని ఇక్కడ ప్రజలకు ఏమాత్రం లబ్ధి చేకూర్చకుండా కేవలం ప్రైవేట్ సంస్థలు ఆదాయాలు పెరగడానికి దోహదం చేస్తున్నారన్నారు. శ్రీకాకుళం జిల్లా గార మండలంలో 900ఎకరాలు, విశాఖపట్నం జిల్లా భీమునిపట్నంలో 90 ఎకరాల్లో ఇసుక తవ్వుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడానికి ఖాయం చేందన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

ఇటీవల మూలపేటలో కరెంట్ షాక్‌తో మృతి చెందిన ఏడిద చరణ్ కుటుంబానికి అండగా ఉంటామని మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరి రవీంద్ర కుమార్ భరోసా ఇచ్చారు. సోమవారం ఆయన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మోర్త రవి, కాకాడ శ్రీనివాస్, రామిశెట్టి రాంబాబు, కింతాడ ఎలీషా, ఏడిద కిరణ్, ముమ్మిడివరపు ప్రసాద్ పాల్గొన్నారు.

రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి- పెద్దాపురం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు నియోజకవర్గ పరిధిలో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్టు ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సోమవారం స్థానిక 7వ సచివాలయం పరిధిలోని క్రిస్టియన్ పేటలో ఆయన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రంధి సత్యనారాయణ, తూతిక రాజు, పెదకాపు, కొరుపూరి రాజు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఎసిబి దాడి

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంపై సోమవారం ఎసిబి అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఒక రిజిస్ట్రేషన్ నిమిత్తం రూ.28 వేలు లంచం తీసుకుంటున్న సబ్ రిజిస్ట్రార్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఎసిబి డిఎస్‌పి ఎం.కిషోర్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని బడుగువానిలంకకు చెందిన గట్టి సుబ్రమణ్యం తన కుమారునికి గిఫ్ట్ డీడ్ రాయాలని లేఖరి ముప్పిరి వెర్రియ్య ద్వారా సబ్ రిజిస్ట్రార్ సరోజినీకుమారీని సంప్రదించారు. ఇందుకు ఆమె లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలోనే రిజిస్ట్రేషన్ అనంతరం సబ్ రిజిస్టర్ కారు డ్రైవర్‌కి ఫిర్యాదు దారు లంచం సొమ్ము రూ.28 వేలు ఇస్తుండగా దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. అలాగే కార్యాలయంలో లెక్కల్లో లేని నగదు రూ.35 వేలను సీజ్ చేసి, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎసిబి సిఐలు వాస్తు కృష్ణభాస్కరరావు, సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

కాకినాడ 5వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No. 146/2024
Between
ఇళ్ళ మురళీ మోహన్ ...వాది
మరియు
చీకట్ల అమ్మాజి ... ప్రతివాది
టు:
చీకట్ల అమ్మాజి,
W/o. సుబ్రమణ్యం, డోర్.నెం. 1-74, శివాలయం వీధి, శివల గ్రామం, K.గంగవరం మండలం, కాకినాడ జిల్లా.
పై నెంబరు గల దావాలో ప్రతివాదికి ఎన్నిమార్లు కోర్టు సమన్లు పంపినను అవి వారిపై అమలు కావల్లేదు. కావున ప్రతివాదికి ఈ ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా, పై దావా **ది. 15-09-2025న** వాయిదావున్నది. ఆరోజు **ఉదయం 10 గం॥లకు** ప్రతివాది పై కోర్టు వారి ముందు హాజరై తమ అభ్యంతరము ఏమైన వున్నచో తెలియచర్చుకొనవచ్చును. లేనిచో దావా వరోక్షములో తీర్మానించుదురని తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఆర్డరు పై)
యస్.ఏజాజుద్దీన్, అడ్వకేట్
#20-4-27, మొహిద్దీన్ వీధి, కాకినాడ.
Cell: 94401 09900

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
I.A. No.970/2024 in ASSR No.3354/2024
Between:
Guthula Surya Nagamani ...Appellant/Defendant No.2
and
Bank of Baroda, a Banking company constituted under Banking Companies (Acquisition and Transfer of Undertakings) Act, 1980, having its Registered and Head Office at Mandvi Baroda, Gujarat and carrying on business among other places in India, and in particular at GGH Branch, Kakinada, rep. by its Branch Manager and others ...Respondents/Plaintiff
Respondent-3: Moka Rajan Babu, S/o. Moka Ramakrishna, H.No.109, Indiramma Colony, Rameswaram, H/o. Atchutapuratrayam, Pedapudi Mandal, Kakinada District.
పై నెంబరు అప్పీలు దాఖలు చేయుటలో 2 రోజులు ఆలస్యము అయినందున 3వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు అప్పీలు సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.09-09-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై అప్పీలు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
గోగులపాటి రమేష్ చంద్ర
K.N.మహిపాల్
గోగులపాటి శశాంక్ మోహన్
అడ్వకేట్స్, డో.నెం.8-4-14, తిరుమలరావు వీధి గాంధీనగర్, కాకినాడ, సెల్: 9848032767

వేలం ప్రకటన
IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE : KAKINADA
E.P. 44 of 2025; in O.S. 408 of 2024
Between:
PADALA NAGI REDDY ..Decree Holder
and
MEDISETTI VENKATA SUBRAHMANYAM ...Judgement Debtor
పై నెంబరు అమలు గ్రంథములో JDr వద్ద నుండి DHrకు రావలసిన డిక్రీ బాకీకి గాను, JDr తాలూకు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని వేలపు యిస్తిహార్లు షరతులకు లోబడి **ది. 12-09-2025 సం॥ తేదీన ఉదయం గం. 10-30 ని॥ల**కు లగాయతు పై కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడుకొనదలచినవారు వచ్చి సదరు వేలం పాట నందు పాల్గొని పాడుకోవలెను. వివరముల కొరకు పై కోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేట్ గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.
Shedule: Erstwhile East Godavari District, presently Kakinada District, Previously Kakinada Sub-Registry, Present Sarpavaram Sub-Registry, Kakinada Rural Mandal, Sarpavaram Gram Panchayat, Sarpavaram Village Zeroithi dry Patta No.2464 in S.No.20,21,22,24 in four items an extent of Ac.13-54 cents in which 4th Item S.No.22 full extent of Ac.7-81 cents southern side an extent of Ac.3-84 cents in which house site an extent of 300 sq.yards or 250.83 sq.mts consists of thatched house bearing D.No.2-100 having assessment No.238 is within the following boundaries: **East:** 54'.03" ft or 16.53 Mts - House and site D.No. 2-101 of Medisetti Peda Sathiraju; **West:** 57'.00" ft or 17.37 Mts - Panchayat Road; **South:** 53'.00" ft or 16.15 mts - House and site belongs to Medisetti Satheyamma.; **North:** 44'.00" ft or 13.41 Mts - Panchayath Road.
Within the above boundaries the thatched house and site in an extent of 300 sq.yards or 250.83 sq.mts with all easement rights, water sources and common ways,etc.
ప్రస్తుతం ఖాళీ స్థలం
DHr Value : Rs. 30,00,000/-
Amina Value : Rs. 30,00,000/-
JDr Value : Not Given
VASUDHA SRINIVASU, B.Sc., B.L.Advocate
Flat - 4, Bharani Apartments, Kamaladevi St, Gandhi Nagar, KAKINADA.Cell : 98486 54030

"సి" బుక్ పడిపోయినది
చింతపల్లి శ్రీనివాస్ ప్రసాద్‌కు సంబంధించి కారు "సి"బుక్ నెం. **(PY04A9898)** జిరాక్స్ తీసుకొని వస్తుండగా ఒరిజినల్ మార్గం మధ్యలో పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రస్ నందు తెలపగలరు.
చింతపల్లి శ్రీనివాస్ ప్రసాద్
తండ్రి.నాగేశ్వరరావు.డో.నెం.3-4-011, త్యాగరాయ వీధి, యానం, పిన్.533464
సెల్.9246696996

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P.5/2022, O.S.259/2007
Between:-
గండి సత్యవతి ...DHr
మరియు
గుబ్బల లక్ష్మి సుహాసినీ కుమారి ...JDR
టు.
గుబ్బల లక్ష్మి సుహాసినీ కుమారి, భర్త. సత్యనారాయణ, 1-350/8, మునసుబుగారి వీధి, చీడిగ
పై నెంబరు E.P గ్రంధములో డిక్రిహోల్డరు తనకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం మీ తాలూకు ఆస్థిని వేలం వేయించమని కోరినందున సదరు వేలపు షరతులను నిర్ణయించుటకు గాను **ది.18-09-2025న ఉదయం10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ అభ్యంత రములను తెలియచేయవలెను. లేనియడల పై E.Pగ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి అనుమతితో)
రాజమండ్రి **బి.సూర్యనారాయణ**
30.08.2025 DHr తరపు అడ్వకేట్

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.A.606/2024, E.A.376/2022, E.P.72/2019, O.S.14/2007
Between:-
గంధం సత్తిరాజు (డైడ్)
గంధం వెంకయ్య నాయుడు ...పిటిషనర్లు
మరియు
ముత్తా వెంకట రత్నం (డైడ్)
ముత్తా అమ్మాజి వగైరాలు ...రెస్పాండెంట్లు
టు.
తోట దేవి భర్త.చంటి, 2-5,లక్కవరం, మలికిపురం మండలం, డా॥బి.ఆర్.ఎ.కోనసీమజిల్లా
పై నెంబరు E.P.72/2019 లో చనిపోయిన DHr యొక్క వారసులుగా ఇందలి 2వ పిటిషనరును చేర్చమని E.A.376/2022 దాఖలు చేయబడినది. సదరు E.A.376/2022 పెండింగ్‌గా యుండగా JDR అయిన ముత్తా వెంకటరత్నం గారు చనిపోగా వారి వారసులుగా మిమ్ములను, మీ సోదర సోదరాలు, తల్లిగారిని add చేయించమని E.A.606/2024 దాఖలు చేయబడినది. సదరు E.A.606/2024 విషయమై మీకు గల ఆక్షేపణలను **ది.10-09-2025** తేది ఉదయం **10.30ని॥లకు** పై కోర్టులో హాజరయి తెల్పుకోవలెను. లేనియెడల పై గ్రందములో మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి అనుమతితో)
రాజమండ్రి **బి.సూర్యనారాయణ**
30.08.2025 DHr తరపు అడ్వకేట్

మహారాజశ్రీ గౌరవ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
E.P.47/2017 in O.S.No.167/2014
Between:-
శ్రీ రామేశ్వర స్వామి వారి దేవస్థానం, గున్నేపల్లి అగ్రహారం, తరపున వారి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ...DHr
And
గోసంగి అయ్యప్ప ...JDR
నోటీసు ప్రకటన
ఈ పైనెంబరు E.P. నందు సదరు JDR పై శ్రీ కోర్టువారు **Or.21, R.66 CPC** నోటీసులు జారీ చేసినను తీసుకొనక JDR తిప్పివేయుచున్నారు. అందువలన శ్రీ కోర్టువారి ఉత్తర్వు మేరకు సదరు JDR పై నోటీసులు అమలు నిమిత్తం **ది.11-09-2025**నకు వాయిదా అయి ఉన్నది కావున సదరు JDR శ్రీకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి ఆక్షేపణలు ఉన్నచో **ఉ॥10.30 గం॥లకు** తెలియచేయవలెను. లేనిచో పరోక్షమున తీర్మానించబడును.
షెడ్యూలు ఆస్తి వివరం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లాలో అంబాజీపేట సబ్ రిజిస్ట్రీలో చేరిన గున్నేపల్లి అగ్రహారం గ్రామం తాలూకా జిరాయితీ మెరక రి.సర్వే నెం 36/1లో 0.20 సెంట్లునకు హద్దులు.
తూర్పు : గోసంగి వెంకటరత్నం గారి భూమి
పడమర: పుంత
ఉత్తరం : కర్రా సుబ్బలక్ష్మి గారి భూమి
దక్షిణం : ముత్తాబత్తుల నరసింహమూర్తి గారి భూమి
కళా వెంకట్రావు
అడ్వకేట్,అమలాపురం
సెల్.9440147955